



EVENING EDITION
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
4PM
www.suryaa.com
శనివారం
30 నవంబర్ 2024
పేజీలు: 02


## టీజీపీఎస్సీ చైర్మన్‌గా బుర్రా వెంకటేశం



తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్‌గా సీనియర్ ఐఏఎస్ అధికారి బుర్రా వెంకటేశం నియమితులయ్యారు. ఈ మేరకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆమోదముద్ర వేశారు. ప్రస్తుతం టీజీపీఎస్సీ చైర్మన్‌గా ఎం మహేందర్ రెడ్డి కొనసాగుతున్నారు. ఆయన పదవీకాలం డిసెంబర్ 3న ముగియనుంది. దీంతో కొత్త చైర్మన్ నియామకానికి ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నెల 20 వరకు దరఖాస్తులు స్వీకరించింది. మొత్తం 45 అప్లికేషన్లు రాగా అందులో రిటైర్డ్ ఐఏఎస్‌లు, వివిధ వర్సిటీలకు చెందిన ప్రొఫెసర్లు కూడా ఉన్నారు. వారిలో బుర్రా వెంకటేశంను ఎంపిక చేసిన ప్రభుత్వం.. నియామక ఆమోదం కోసం ఫైలును రాజ్‌భవన్‌కు పంపించింది. దీంతో శనివారం ఉదయం ఆ ఫైలుపై గవర్నర్ సంతకం చేశారు. దీంతో మరో నాలుగేండ్ల సర్వీస్ ఉన్నప్పటికీ.. ముందుగానే స్వచ్ఛంద పదవీ విరమణ చేయనున్నారు. డిసెంబర్ 2న టీజీపీఎస్సీ చైర్మన్‌గా బాధ్యతలు తీసుకోనున్నారు. 2030 వరకు ఆ పదవిలో కొనసాగనున్నారు.

## విదేశీ విద్యార్థులకు అమెరికా వర్సిటీల వార్నింగ్..



అమెరికా అధ్యక్షుడిగా డోనాల్డ్ ట్రంప్ జనవరి 20వ తేదీన ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ నేపథ్యంలో అమెరికాలోని యూనివర్సిటీలు విదేశీ విద్యార్థులు, సిబ్బందికి వార్నింగ్ ఇచ్చాయి. 47వ దేశాధ్యక్షుడిగా ప్రమాణం చేయనున్న ట్రంప్.. మొదటి రోజే అనేక ఆదేశాలు ఇవ్వనున్నారు. ఆర్థికం, ఇమ్మిగ్రేషన్ లాంటి అంశాలపై ఆయన సంతకం చేసే అవకాశాలు ఉన్నాయి. ట్రంప్ ట్రావెల్ బ్యాన్ విధించే అవకాశాలు ఉన్నట్లు అనుమానిస్తున్నారు. ఈ నేపథ్యంలో విదేశీ విద్యార్థులు, స్టాఫ్‌కు అమెరికా యూనివర్సిటీలు వార్నింగ్ జారీ చేశాయి. ట్రంప్ ప్రమాణ స్వీకారానికి కంటే ముందే అమెరికా చేరుకోవాలని పలు యూనివర్సిటీలు ఆదేశించాయి. ప్రభుత్వాలు మారినప్పుడు, విధానాలు, ఆంక్షలు, చట్టాలు మారుతాయని, దాని వల్ల ఉన్నత విద్య, ఇమ్మిగ్రేషన్‌పై ప్రభావం పడుతుందని మసాచుసెట్స్ వర్సిటీ డైరెక్టర్ డేవిడ్ ఎల్విల్ తెలిపారు. శీతాకాలం బ్రేక్ తీసుకునే విద్యార్థులు తమ ట్రావెల్ ప్లాన్‌ను సరిచూసుకోవాలని ఎంఐటీ డీన్ ఓ ప్రకటనలో కోరారు. ట్రంప్ ఆదేశాలతో ట్రావెల్, వీసా ప్రాసెసింగ్‌లో సమస్యలు తలెత్తే అవకాశాలు ఉన్నట్లు చెప్పారు.

## హాట్‌గా దిశా పటాని

బాలీవుడ్ బ్యూటీ దిశా పటాని మరోసారి సోకుల వల వేసింది. అయితే ఈ సారి ఏకంగా బాడీ అవుట్‌ఫిట్ అంతా చూపిస్తూ రచ్చ చేసింది. తాజాగా ఆమె షేర్ చేసిన కొన్ని ఫొటోస్ చూసి కుర్రకారు మతిపోతోంది. ఎద అందాలను హైలైట్ చేస్తూ కెమెరా ముందు శృతిమించింది దిశా పటాని. అమ్మడి లేలేత ప్రాయాన్ని చూసి నెటిజన్లు ఓ రేంజ్ కామెంట్స్ చేస్తున్నారు. దిశాపై రొమాంటిక్ బాణాలు వదులుతూ ఎంజాయ్ చేస్తున్నారు.అందాల గాలం వేస్తూ ఫాలోయింగ్ పెంచుకోవడంలో ముందు వరుసలో ఉంటుంది దిశా పటాని. తరచూ బికినీల్లో కనిపిస్తూ అభిమానుల మతి పోగొడుతూ ఉంటుంది. ఈ నేపథ్యంలో తాజాగా ఈ అమ్మడు తన ఇన్స్టా వేదికగా షేర్ చేసిన కొన్ని ఫొటోస్ నెట్టింట హీటు పెంచాయి.2016లో వచ్చిన ఎమ్మెస్ ధోనీ అన్‌టోల్డ్ లవ్‌స్టోరీ సినిమాతో బాలీవుడ్‌లో అడుగుపెట్టిన దిశా పటానీ.. ఆ తర్వాత పలు సినిమాల్లో భాగమవుతూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది.







# తీరం దాటనున్న ఫెంగల్ తుఫాను

తమిళనాడుపై ఫెంగల్ తుఫాను ప్రభావం తీవ్రంగా కనిపిస్తోంది. ఇక బంగాళాఖాతంలో కొనసాగుతున్న ఫెంగల్ తుఫాను.. శనివారం సాయంత్రానికి తమిళనాడు-పుదుచ్చేరిల సమీపంలో కరైకాల్-మహాబలిపురం మధ్య తీరం దాటుతుందని ఐఎండీ అంచనా వేసింది. ఈ తుఫాను ఉత్తర తమిళనాడు జిల్లాలపై తీవ్ర ప్రభావం చూపిస్తుందని తెలిపింది. ఈ క్రమంలోనే తమిళనాడు రాజధాని చెన్నైకి.. ఐఎండీ రెడ్ అలర్ట్ జారీ చేసింది. ఇక తుఫాను తీరానికి దగ్గరగా వచ్చే కొద్దీ.. చెన్నైలో ఈదురుగాలులతో కూడిన భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ వెల్లడించింది. ప్రజలు, ప్రభుత్వం అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు జారీ చేసింది. వెల్లూరు, రాణిపేట జిల్లాల్లో ఆరెంజ్ అలర్ట్ కొనసాగుతోంది. ఫెంగల్ తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో తమిళనాడు ప్రభుత్వం అలర్ట్ అయింది. లోతట్టు ప్రాంతాలు, తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో ఉన్న ప్రజలను అప్రమత్తం చేసింది. ముందు జాగ్రత్తగా వారి కోసం పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసింది. ఈ క్రమంలోనే స్కూళ్లు, కాలేజీలు, విద్యాసంస్థలకు సెలవు ప్రకటించింది. ఇక చెన్నైలోని ఐటీ కంపెనీలు ఉద్యోగులకు వర్క్ ఫ్రమ్ హోమ్ ఇచ్చేశాయి. చెన్నైలోని సబ్ వేలు, 850 కార్పొరేషన్ పార్కులను ప్రభుత్వం మూసివేసింది. చెన్నై-పుదుచ్చేరి వెళ్లే ఈసీఆర్ మార్గాన్ని కూడా అధికారులు మూసివేశారు. అంతేకాకుండా చెన్నై ఎయిర్‌పోర్టుకు వచ్చే విమానాలను కూడా ఇతర నగరాలకు దారి మళ్లించారు.

### చరణ్ 16 లోకి
## మున్నా భయ్యా

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హీరోగా ఇపుడు నటించిన అవైటెడ్ బిగ్గెస్ట్ చిత్రం "గేమ్ ఛేంజర్" రిలీజ్ తో సిద్ధం అవుతున్న సంగతి తెలిసిందే. మరి భారీ హైప్ ఉన్న ఈ సినిమా తర్వాత చరణ్ నుంచి మరింత బిగ్గెస్ట్ లైనప్ ఆల్రెడీ ఉంది. మరి ఈ సినిమాలలో మొదటగా దర్శకుడు బుచ్చిబాబు సానాతో చేయనున్న సినిమా కూడా ఒకటి. చరణ్ కెరీర్ లో 16వ సినిమాగా దీనిని తెరకెక్కిస్తుండగా ఈ సినిమా నుంచి మేకర్స్ సాలిడ్ అప్డేట్ అందించారు. దర్శకుడు తనకి ఎంతో ఇష్టమైన ఎడిషన్ అంటూ దీనిని ఇపుడు రివీల్ చేశారు. మరి లీసెంట్ గానే ఈ చిత్రంలో మీర్జాపూర్ సిరీస్ ఫేమ్ సాలిడ్ నటుడు దివ్యేందు శర్మ ఉన్నట్టుగా పలు రూమర్స్ వచ్చిన సంగతి తెలిసిందే. మరి తనపై ఇపుడు మేకర్స్ అదిరే పోస్టర్ తో అప్డేట్ ఇచ్చేసారు. తన లుక్ ని కంప్లీట్ గా మాస్ లెవెల్లో రివీల్ చేస్తూ ఇచ్చిన పోస్టర్ ఇపుడు పాన్ ఇండియా ఆడియెన్స్ కి ఎగ్జైట్మెంట్ ని తీసుకొచ్చింది. మరి తాను ఈ సినిమాలో ఎలాంటి రోల్ లో కనిపిస్తాడో చూడాల్సిందే. ఇక ఈ చిత్రానికి వృద్ధి సినిమాస్, మైత్రి మూవీ మేకర్స్ నిర్మాణం వహిస్తుండగా ఏ ఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్న సంగతి తెలిసిందే.






## రెండో టెస్టుకు హేజిల్‌వుడ్ దూరం

ఆస్ట్రేలియా పేస్ బౌలర్ జోష్ హేజిల్‌వుడ్.. అడిలైడ్‌లో భారత్‌తో జరిగే రెండో టెస్టుకు దూరం కానున్నాడు. గాయం వల్ల అతన్ని పక్కనపెట్టేశారు. కానీ సిరీస్‌లో మిగితా మ్యాచ్‌ల నిమిత్తం జరిగే ప్రిపరేషన్ కోసం హేజిల్‌వుడ్ అడిలైడ్‌లోనే ఉండనున్నారు. రెండో టెస్టు కోసం ఆస్ట్రేలియా తమ జట్టులో సీన్ అబ్బాట్, బ్రెండన్ డగ్గెట్‌లను చేర్చింనట్లు బోర్డు తెలిపింది. వీరితో పాటు బూ వెబ్‌స్టర్ కూడా జట్టులో కొత్తగా చేరనున్నాడు. అయితే హేజిల్‌వుడ్ స్థానంలో స్కాట్ బోలాండ్‌ను తుది జట్టుకు తీసుకునే అవకాశాలు ఉన్నాయి.




### వికారాబాద్ జిల్లాలో ఇండస్ట్రియల్ పార్క్..
## భూసేకరణకు నోటిఫికేషన్

వికారాబాద్ జిల్లాలో మల్టీపర్పస్ ఇండస్ట్రియల్ పార్క్ కోసం భూసేకరణకు ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. దుద్యాల మండలం పోలేపల్లిలో ఈ ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేయనుంది. ఇందుకోసం లగచర్లలో 110.32 ఎకరాలు, పోలేపల్లిలో 71.39 ఎకరాల భూమిని సేకరించనుంది. కాగా లగచర్లలో ఫార్మా విలేజ్ కోసం గతంలో ఇచ్చిన భూసేకరణ నోటిఫికేషన్‌ను ప్రభుత్వం నిన్న రద్దు చేసింది.



## అలా జరిగితే రామ మందిరంలోకి రావొద్దు

శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ సభ్యుడు అనిల్ మిశ్రా కీలక ప్రకటన చేశారు. అయోధ్య రామాలయ పూజారుల కుటుంబాల్లో ఏవైనా జనన, మరణాలతో మలినపడిన పూజారికి రామమందిర ప్రవేశం పూర్తిగా నిషిద్ధమని స్పష్టం చేశారు. శిక్షణ పూర్తి చేసుకున్న పూజారులు నిబంధనలు పాటించాలని పేర్కొన్నారు. చలికాలంలో కాషాయరంగులోని ఉన్ని దుస్తులు ధరించవచ్చన్నారు. అవసరాన్ని బట్టి బేసిక్ ఫోన్ వాడుకోవచ్చని తెలిపారు.



### ఏపీ ప్రజలకు షాక్..
## రేపటి నుంచి విద్యుత్ ఛార్జీల పెంపు

రాష్ట్రంలో విద్యుత్ ఛార్జీల పెంపునకు ఈఆర్‌సీ ఓకే చెప్పింది. 2023-24 సంవత్సరానికి సంబంధించి రూ.9,412 కోట్ల ఇంధన సర్దుబాటు ఛార్జీలను వసూలు చేయాలని ఆదేశించింది. యూనిట్‌కు 92 పైసల చొప్పున రేపటి నుంచి 2026 నవంబర్ వరకు వసూలు చేయాలంది. రూ.9,412 కోట్లలో వ్యవసాయ విద్యుత్ రాయితీ రూ.1,500 కోట్లను ప్రభుత్వం చెల్లించాల్సి ఉంటుంది. దాదాపు రూ.7,912 కోట్లు ప్రజలపై భారం పడనుంది.

సూర్య
www.suryaa.com
EVENING EDITION 4PM



## నదిలో పడవ బోల్తా.. 27 మంది మృతి,

# 100కు పైగా గల్లంతు

కొంత మందితోపాటు ఆహారాన్ని తీసుకెళ్తున్న పడవ ఆకస్మాత్తుగా బోల్తా పడింది. ఈ ఘటనలో 27 మంది మృతి చెందగా, 100 మందికి పైగా మహిళలు తప్పిపోయారు. ఈ విషాధ ఘటన ఉత్తర నైజీరియా(Nigeria)లోని నైజర్ నది ఒడ్డున శుక్రవారం చోటుచేసుకుంది. కోగి రాష్ట్రం నుంచి పొరుగున ఉన్న నైజర్ రాష్ట్రానికి వెళుతున్న పడవలో దాదాపు 200 మంది ప్రయాణికులు ఉన్నారని అక్కడి అధికారులు వెల్లడించారు. రెస్క్యూ బృందాలు శుక్రవారం రాత్రి నాటికి నది నుంచి 27 మృతదేహాలను బయటకు తీయగలిగాయి, స్థానిక డైవర్లు ఇంకా ఇతరుల కోసం వెతుకుతున్నారు.

**ప్రమాదానికి కారణం..**

ఈ ఘటన తర్వాత రెస్క్యూ కార్మికులు గంటల తరబడి పడవను గుర్తించడానికి కష్టపడ్డారు. నీటి రవాణా కోసం భద్రతా చర్యలు, నిబంధనలను అమలు చేయడానికి అధికారులు పోరాడుతున్నారు. ఆఫ్రికాలో అత్యధిక జనాభా కలిగిన దేశమైన నైజీరియాలో ఇటువంటి ప్రాణాంతక ఘటనలు ఆందోళనకరంగా మారుతున్నాయి. అయితే పడవ మునిగిపోవడానికి గల కారణాల గురించి తెలియాల్సి ఉంది. పడవ ఓవర్‌లోడ్ అయి ఉండవచ్చని అక్కడి మీడియా చెబుతోంది. నైజీరియాలోని మారుమూల ప్రాంతాలలో పడవలపై రద్దీ సర్వసాధారణం. దీంతోపాటు మంచి రోడ్లు లేకపోవడం వల్ల చాలా మందికి ప్రత్యామ్నాయ మార్గాలు లేకపోవడంతో పడవలను ఆశ్రయిస్తున్నారు.



## రైతుబంధును శాశ్వతంగా బంద్ పెట్టేందుకు

# కాంగ్రెస్ సర్కార్ కుట్ర

సాగుకు పెట్టుబడి సాయం అందించి రైతన్నకు భరోసా కల్పించిన రైతుబంధు పథకాన్ని శాశ్వతంగా బంద్ పెట్టే కుట్రకు కాంగ్రెస్ ప్రభుత్వం తెర లేపడం సిగ్గుచేటని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. రైతుబంధు కంటే సన్నాలకిచ్చే రూ.500 బోనసే మేలని రైతులు చెబుతున్నట్టు వ్యవసాయ శాఖ మంత్రి చెప్పడం శోచనీయమన్నారు. ప్రపంచంలో రైతుకు పెట్టుబడి సాయం అందించిన ఏకైక పథకం రైతుబంధు అని ఐక్యరాజ్య సమితి సైతం ప్రశంసించిందని గుర్తుచేశారు. అలాంటి గొప్ప పథకాన్ని ఒక ప్రణాళిక ప్రకారం రూపుమాపే ప్రయత్నం చేస్తుండడం దుర్మార్గమని విమర్శించారు. రాష్ట్రంలో 1.53 కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తే 5,19,605 క్వింటాళ్ల సన్న వడ్లను క్వింటాలుకు రూ.500 బోనస్ ఇచ్చి కొనుగోలు చేసినట్లు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిందన్నారు. ఈ లెక్కన రైతులకు దక్కిన బోనస్ సుమారు రూ.26 కోట్లు మాత్రమేనని చెప్పారు. అదే రైతుబంధు కింద ఏడాదికి రూ.7500 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేయాల్సి ఉంటుందని వెల్లడించారు.



# రూ.2 లక్షల రుణమాఫీ!

రూ.2 లక్షల వరకు రుణాలు ఉన్న రైతులకు శుభవార్త. నేడు పాలమూరులో నిర్వహించే రైతు సదస్సులో సీఎం రేవంత్ చెక్కులు పంపిణీ చేయనున్నారు. ఇందుకోసం ప్రభుత్వం రూ.3వేల కోట్లు విడుదల చేయనుంది. డిసెంబర్ మొదటి వారంలో జీతాలు, పింఛన్లు చెల్లించిన తర్వాత రైతుల ఖాతాల్లో మాఫీ సొమ్మును జమ చేసేలా ప్రణాళికలు రూపొందించారు. ఇప్పటివరకు 22 లక్షల మంది రైతులకు రూ.17,869 కోట్లు మాఫీ కాగా.. పలు కారణాలతో 4 లక్షల మందికి రుణమాఫీ కాలేదు.

## శ్రీవల్లి పాత్రపై

# రష్మిక కామెంట్స్


రష్మిక మందన్న ఇప్పటివరకు ఎన్నో సూపర్ హిట్ చిత్రాల్లో నటించి మెప్పించింది. కన్నడ సినిమాతో మొదలైన ఆమె ప్రయాణం ఆ తర్వాత తెలుగు, హిందీ, తమిళం, కన్నడ భాషల్లోనూ సాగింది. ముఖ్యంగా తెలుగు చిత్ర పరిశ్రమలో ఈ ముద్దుగుమ్మకు మంచి డిమాండ్ ఉంది. తన అభినయ ప్రతిభకు ప్రతీకగా ఇప్పటికే ప్రశంసలు, పురస్కారాలు కూడా సొంతం చేసుకుంది. అయితే పుష్ప 2 సినిమాతో జాతీయ అవార్డు కూడా తన ఖాతాలోకి వస్తోందని ధీమాగా చెబుతోంది రష్మిక మందన్నా. 'పుష్ప'లో తన నటనకు 'ఉత్తమ నటుడిగా' జాతీయ అవార్డును అందుకున్నాడు అల్లు అర్జున్. ఇప్పుడు 'పుష్ప 2'లో నటించిన రష్మికకు జాతీయ అవార్డు వస్తుందా? అని కొందరు విలేకరులు రష్మికను ప్రశ్నించారు. దీనికి ఆమె 'కచ్చితంగా వస్తుందనుకుంటున్నా' అని చిరునవ్వు నవ్వింది. కాగా ఇదే కార్యక్రమంలో ఆమె 'సూసేకి అగ్గిరవ్వ మాదిరి' పాటకు స్టేజ్‌పై స్టెప్పులేసింది రష్మిక. ఇందుకు సంబంధించిన వీడియోలు ఇప్పుడు సామాజి కమాధ్యమాల్లో వైరల్ గా మారాయి. కాగా 'పుష్ప 2'లో రష్మిక మందన్న పాత్ర ఎలా ఉంటుందోనని ఆసక్తిగా ఉంది. దీనికి కారణం ఉంది. ఎందుకంటే, పుష్ప 2 శ్రీవల్లి పాత్ర చనిపోతుందని ప్రచారం జరుగుతోంది.



## షూటింగ్ ముగించుకున్న

# అనుష్క ఘాటి

టాలీవుడ్ స్టార్ బ్యూటీ అనుష్క శెట్టి నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'ఘాటి' ప్రేక్షకుల్లో సాలిడ్ అంచనాలను క్రియేట్ చేసింది. ఈ సినిమాకు సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్స్, వీడియో గ్లింప్స్ ఈ సినిమాపై అంచనాలను రెట్టింపు చేశాయి. ఈ సినిమాలో అనుష్క పాత్ర మాస్ షేడ్స్‌తో ఉండబోతున్నట్లు ఈ వీడియో గ్లింప్స్ చూస్తే అర్థమవుతోంది. ఇక ఈ సినిను ఎప్పుడెప్పుడు చూద్దామా అని ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అయితే, తాజాగా ఈ సినిమా షూటింగ్‌కి సంబంధించి ఓ అప్డేట్ వినిపిస్తోంది. ఈ సినిమా షూటింగ్‌ను మేకర్స్ తాజాగా పూర్తి చేసినట్లుగా తెలుస్తోంది. షూటింగ్ పూర్తి కావడంతో ఇక పోస్ట్ ప్రొడక్షన్ పనులను కూడా వీలైనంత త్వరగా ముగించాలని చిత్ర యూనిట్ భావిస్తోందట. ఈ సినిమాను దర్శకుడు క్రిష్ జాగర్లమూడి డైరెక్ట్ చేస్తుండటంతో ఈ చిత్రంలో ఎలాంటి కంటెంట్ ఉండబోతుందా అనే ఆసక్తి నెలకొంది. పాన్ ఇండియా మూవీగా రాబోతున్న ఈ సినిమాను వేసవి కానుకగా రిలీజ్ చేసేందుకు మేకర్స్ రెడీ అవుతున్నారు.



# తిరుమలలో పెరిగిన భక్తుల రద్దీ

తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. టోకెన్లు లేని భక్తులకు స్వామివారి దర్శనానికి 18 గంటల సమయం పడుతోంది. సర్వదర్శనానికి 10 కంపార్టుమెంట్లలో భక్తులు వేచి ఉన్నారు. నిన్న శ్రీవారిని 62,417 మంది భక్తులు దర్శించుకోగా 23,096 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. అదే సమయంలో హుండీ ఆదాయం రూ.3.77 కోట్లు చేకూరింది.

**నేటి నుంచి తిరుమలలో కొత్త రూల్**

నేటి నుంచి తిరుమలలో రాజకీయ ప్రసంగాలపై నిషేధం అమలవుతుందని టీటీడీ ప్రకటించింది. కొంతమంది రాజకీయ నాయకులు దర్శనానంతరం ఆలయం ముందు మీడియాతో మాట్లాడుతూ రాజకీయ విమర్శలు, ప్రసంగాలు చేయడం పరిపాటిగా మారిందని తెలిపింది. తిరుమల పవిత్రతను, ఆధ్యాత్మిక ప్రశాంత వాతావరణాన్ని కాపాడేందుకు రాజకీయ, ద్వేషపూరిత ప్రసంగాలను నిషేధిస్తున్నామని పేర్కొంది. నిబంధనలు పాటించకపోతే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించింది.






## డిసెంబర్ 5న ఓటీటీలోకి

# శివ కార్తికేయన్ అమరన్

శివ కార్తికేయన్, నటి సాయి పల్లవి ప్రధాన పాత్రల్లో నటించిన రీసెంట్ బ్లాక్ బస్టర్ అమరన్. ఇండియాస్ మోస్ట్ ఫియర్‌లెస్ అనే పుస్తకంలోని మేజర్ వరదరాజన్ కథ ఆధారంగా వచ్చిన ఈ సినిమాకు రాజ్‌కుమార్ పెరియస్వామి దర్శకత్వం వహించాడు. దీపావళి కానుకగా అక్టోబర్ 31న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్‌గా నిలిచిన విషయం తెలిసిందే. శివ కార్తికేయన్ కెరీర్‌లో బిగ్గెస్ట్ హిట్‌గా నిలవడమే కాకుండా రూ.300 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. థియేటర్‌లో ప్రేక్షకులను అలరించిన ఈ చిత్రం తాజాగా ఓటీటీ అనౌన్స్‌మెంట్‌ను పంచుకుంది.ఈ సినిమాను ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్‌లో డిసెంబర్ 05 నుంచి తెలుగుతో పాటు తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో స్ట్రీమింగ్ కానున్నట్లు చిత్రబృందం ప్రకటించింది.